19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 14 డిసెంబరు 2025 పేజీలు 8



## ప్రజల సమస్యలకు తొలి ప్రాధాన్యత

### అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు
### 'ప్రజాదర్బార్'లో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజల సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ పేర్కొన్నారు. శనివారం ఒంగోలులోని ఆయన నివాసంలో 'ప్రజా దర్బార్' నిర్వహించారు. ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. వారితో ముఖాముఖిగా మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ ఒంగోలు నియోజకవర్గంలోని ప్రజలు సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, రుణాలు మంజూరుకు ఎక్కువ అర్జీలు వస్తున్నాయని వివరించారు. అర్హులందరికి ప్రభుత్వ పథకాలు, రుణాలు అందేలా చర్యలు తీసుకుంటామని



తెలిపారు. ప్రజల అధైర్యపడొద్దని సూచించారు. ప్రతీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. నిర్ణీత గడువులో ప్రజల అర్జీల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.

## ధాన్యం కొనుగోళ్లలో కూటమి సర్కారు రికార్డు

### 24 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ
### వైకాపా రూ.1674 కోట్లు బకాయిలు పూర్తిగా చెల్లింపు
### దేశంలోనే పండ్లు, చేపల ఉత్పత్తిలో మనదే అగ్రస్థానం
### అన్నదాత సుఖీభవ పథకం రెండు విడతలుగా రూ.6310 కోట్లు నేరుగా జమ
### పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వెల్లడి

పర్చూరు, మేజర్‌న్యూస్: గత అయిదేళ్లలో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి రైతును దగా చేశాడు.. ధాన్యం కొనుగోళ్లలో అవతవకలు సృష్టించి వైసిపి దళారులదే రాజ్యం అన్నట్టు వ్యవస్థలను తలకిందులు చేశాడు.. అక్రమాలకు, దోపిడీలకు అండగా నిలబడి రైతును కుంగదీశాడు జగన్‌రెడ్డి. కానీ కూటమి ప్రభుత్వంలో అలాంటి ఇబ్బందులు రైతులకు కలగకుండా దళారుల చేతిలో మోసపోకుండా ఉండేలా ముందస్తు ప్రణాళికలతో ధాన్యం కొనుగోళ్లను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నాం. 2025-26 ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ.12,200 కోట్ల విలువతో కొనుగోలు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం. అలాగే ధాన్యం అమ్మదలచిన రైతులు 7337359375 నెంబర్‌కు హాయ్



అని సందేశం పంపగానే, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ఆధారిత వాయిస్ మార్గదర్శకంగా ద్వారా సేవలపై పూర్తి సమాచారం అందేలా ప్రభుత్వం సౌకర్యం కల్పించిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వెల్లడించారు. ఒక్కరోజే 1.46 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రికార్డు సృష్టించింది. ఇప్పటివరకు 3.24 లక్షల మంది రైతుల నుంచి 20.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేసి రూ.4,609 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని పేర్కొన్నారు. ధాన్యం అమ్మిన రైతులకు 24 గంటల్లోనే నగదు జమయ్యే విధానాన్ని అమలు చేస్తున్నాం.

#### జగన్‌రెడ్డి హయాంలో తిప్పలు

వైసిపి పాలనలో రైతులను ఇబ్బందులకు గురిచేసి ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేయడంతో ఏమి చేయలేని నిస్సహాయస్థితిలో ఆత్మహత్యలకు పాల్పడ్డారు. 2023-24 ఖరీఫ్, రబీ రెండూ కలిపి కేవలం 43 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేసి రైతు వెన్ను విరిచారు. రైతు ధాన్యం అమ్మి మూడు నెలలు చెప్పులరిగేలా తిరిగినా డబ్బు ఇవ్వని జగన్‌రెడి ఫేక్ అకౌంట్లు సృష్టించి రూ.52 వేల కోట్లు పైగా దోచుకున్న దగా కోరు జగన్‌రెడ్డి అని దుయ్యబట్టారు.





## భోజనం, వసతులపై డిఆర్వో సంతృప్తి

### అన్నవరప్పాడు బాలుర వసతిగృహంలో ఆకస్మిక తనిఖీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు అన్నవరప్పాడులోని సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలుర వసతి గృహం నంబర్ 7ను శనివారం జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులపై ఆరా తీశారు. వంట గది, తాగునీటి వసతి, మరుగుదొడ్లు, స్టోర్ గదిని పరిశీలించారు. మెనూ ప్రకాశం భోజనం పడుతున్నారా.. లేదా.. అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిఆర్వో మాట్లాడుతూ వసతులు, భోజనం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వసతి గృహంలో 95 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. డిఆర్వో వెంట సాంఘిక సంక్షేమ శాఖా డిప్యూటి డైరెక్టర్ లక్ష్మా నాయక్, ఏఎస్‌డబ్ల్యువో టి. లింగయ్య, హెచ్‌డబ్ల్యువో డి. అంకబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ రాజాబాబును కలిసిన ఎంపి మాగుంట


ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా కలెక్టర్ పి. రాజాబాబును శనివారం క్యాంపు కార్యాలయంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రధానంగా ఒంగోలు పార్లమెంట్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, జరగాల్సిన అభివృద్ధి పనులుపై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు. అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని ఎంపి మాగుంట కోరారు.



## పామూరు వైసిపికి ఎదురుదెబ్బ

- మేజర్ పంచాయతీ నుంచే మొదలైన మలుపు
- టిడిపి బాట పట్టనున్న యాదాల వెంకట సాయికిరణ్
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సమక్షంలో వారంలో చేరిక
- ఎమ్మెల్యే ఉగ్ర అభివృద్ధే చేరికకు ప్రధాన కారణం
- భారీ జన సమీకరణతో సైకిల్ ఎక్కేందుకు సన్నాహాలు
- పామూరు రాజకీయాల్లో మారుతున్న సమీకరణలు

పామూరు, మేజర్‌న్యూస్: పామూరు పట్టణ మేజర్ పంచాయతీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పార్టీకి కీలకంగా ఉన్న ప్రముఖ పారిశ్రామికవేత్త, వైకాపా మండల యూత్ అధ్యక్షులు మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ యాదాల వెంకటసాయికిరణ్ వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు ప్రకటించడంతో స్థానికంగా ప్రకంపనలు మొదలయ్యాయి. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నేతృత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ సమక్షంలో మరో వారం



రోజుల్లో అధికారికంగా టిడిపిలో చేరనున్నట్లు యాదాల వెంకట సాయికిరణ్ వెల్లడించారు. ఈ చేరికకు సంబంధించి పామూరు పట్టణ మేజర్ పంచాయతీ నుంచి భారీ జన సమీకరణతో నిర్వహించేందుకు ఇప్పటికే విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీలో రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన యాదాల వెంకట సాయి కిరణ్ అనంతరం వైసిపిలో చేరి మేజర్ పంచాయతీలో సర్పంచ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించడంలో కీలకపాత్ర పోషించారు. ప్రస్తుతం ఉప సర్పంచ్‌గా కొనసాగుతూ పరిపాలనలో చురుకైన పాత్ర నిర్వహిస్తున్నారు. పార్టీ మార్పు నిర్ణయం వైసిపి శ్రేణుల్లో కలవరం రేపుతున్నట్లు తెలుస్తోంది. తండ్రి స్వర్గీయ మాజీ ఎంపిపి యాదాల వెంకటశేషరావు సుదీర్ఘ రాజకీయ జీవితంలో మంచిపేరు

మిగతా 6లో

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం
BAPATLA బాపట్ల

# తెదేపా క్లస్టర్ ఇంచార్జి కాకాని అశోక్ పుట్టినరోజు వేడుకలు




అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ కాకాని అశోక్ జన్మదిన వేడుకలను షేక్ అంజియా, కాసిం సాహెబ్, అహ్మద్, సైదావలి ఆధ్వర్యంలో బదిరుల ఆశ్రమ పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకాని అశోక్ దివ్యాంగ చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి అనంతరం దివ్యాంగులకు భోజనం ఏర్పాటు చేశారు. దివ్యాంగ చిన్నారుల మధ్య తన జన్మదిన వేడుక జరుపుకోవడం పట్ల సంతోషం కలిగించిందని కాకా ని అశోక్ తెలిపారు. అంతేగాక ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలు కాకాని అశోక్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిర్వాహకులు ఆరోగ్యం, శాఖాన్ అశోక్‌కి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వడ్డవల్లి పూర్ణచంద్రరావు, చల్లగుండ్ల నరేంద్ర, గొట్టిముక్కల హరీష్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు మోడల్ పేపర్స్ అందజేత



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: విద్యాభివృద్ధిలో యుటిఎఫ్ ఎంతగానో కృషి చేస్తుందని నిజాంపట్నం మండల విద్యాశాఖ అధికారులు ఆర్. శోభా చంద్ జి .శేషు గోపాలంలు అన్నారు. శనివారం నిజాంపట్నంలోని యుటి ఎఫ్ రాష్ట్ర కమిటీ రూపొందించిన పదవ తరగతి మోడల్ పేపర్లను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుటిఎఫ్ కేవలం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పరిమితం కాకుండా ప్రభుత్వ విద్యా రంగం పరిరక్షణకు నిరంతరం పాటుపడుతుందని తెలియజేశారు. నిజాంపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు అడవులదీవి జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు దాతలు శిఖినం శ్రీని వాసరావు, వైయస్సార్సీపి మండల కన్వీనర్ యార్లగడ్డ రాంబాబు దాతల సహకారంతో మోడల్ పేపర్లు విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. నిజాంపట్నం, ఆడవులదీవి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి. శ్రీమ న్నారాయణ, ఎం. సాంబశివరావు,



యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్.బాపయ్య, మండల అధ్యక్షులు వై. శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు రాజభూ షణం, బాపట్ల జిల్లా జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు డి. హరిబాబు, సీనియర్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు రవికుమార్, పీవి. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాల్ బ్యాట్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం



అద్దంకి, మేజర్‌న్యూస్: క్రిస్మస్ పండుగ సందర్భంగా అద్దంకి పట్టణంలో ని ఎన్ఎస్ పి కాలనీ వద్ద ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మిటన్ టోర్నమెంట్ శనివారం ప్రారంభమైంది . బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ టోర్నమెంట్ కు ఎన్ ఎస్ పి ఈ ఈ సతీష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. రెండు రోజులపాటు జరిగే ఈ టోర్నమెం టులో మొత్తం ఆరు జట్లు పాల్గొన్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ కుమార్ తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.6 లక్షల సాయం



వేటపాలెం, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సహాయ సహకారాలతో, చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పేద ప్రజల సంక్షేమానికి ఎల్లవేళలా అండగా నిలుస్తున్నారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలను గుర్తించి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో వేటపాలెం మండలం దేశాయిపేట గ్రామపంచాయతీ శాంతినగర్‌కు చెందిన దేశాయిపేట మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు నెమ్మని వెంకట పిచ్చయ్యకు ఎల్ఓసి రూపంలో రూ.6 లక్షల వైద్య సహాయాన్ని మంజూరు చేయించారు. ఈ నిధులు వారి శస్త్రచికిత్సకు ఉపయోగపడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆపరేషన్ అనంతరం స్వగ్రామానికి చేరుకున్న పిచ్చయ్యను ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులోనూ అవసరమైన సహాయాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేశాయిపేట నాయకులు, కూటమి నాయకులు, స్థానిక పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల వద్దనున్న ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: రైతుల పండించిన వరి ధాన్యాన్ని వారి వద్ద నుండి ప్రభుత్వమే నేరుగా ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా కొనుగోలు చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాడికొండ వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వేమూరులో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతు సేవా కేంద్రాల ద్వారా రైస్ మిల్లులకు ధాన్యం పంపిస్తుందన్నారు. మిల్లర్లు రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రైతులను నానా ఇబ్బందులు గురి చేస్తున్నారని, తేమ శాతంలో వ్యత్యాసం ఉందంటూ ధాన్యంలో తరుగు తీస్తున్నారన్నారు, అంతేకాకుండా రైతులు తీసుకువెళ్లిన ధాన్యాన్ని బ్యాంక్ గ్యారంటీ లేదం టూ వెనక్కి పంపుతున్నారన్నారు, మిల్లర్లు పెట్టె ఇబ్బందులు పడలేక రైతులు తమ ధాన్యాన్ని తక్కువ రేట్లకు విక్రయించు ఓకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని వెంకటేశ్వరరావు తెలియజేశారు. ఈ కారణంగా రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వమే ధాన్యాన్ని నేరుగా కొనే విధంగా మార్కెట్‌యాడ్ డి సి ఎం ఎస్‌ల ద్వారా కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలుపై ప్రత్యేక దృష్టి సారిం చాల్సిన అవసరం కూడా ఉందన్నారు.

## ఎదుటి వ్యక్తికి సేవ చేయడం ఎంతో ఆనందదాయకం




రేపల్లె, మేజర్‌న్యూస్: ఆపదలో ఉన్న వ్యక్తులకు సహాయం చేయడంలో ఎంతో ఆనందం ఉంటుందని పేటేరు గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి శ్రీ రాములు అన్నారు. శనివారం పేటేరు యువ నాయకులు కనపర్తి రవికిరణ్ ద్వితీయ కుమారుడు కనపర్తి రియాన్స్, రైల్వే శాఖలో లోకో పైలట్ గా పదోన్నతి పొందిన కనపర్తి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో పట్టణంలోని ఐదవ వార్డులో గల ప్రభుత్వ వ ృద్ధాశ్రమంలో వ ృద్ధులకు దుప్పట్లు భోజనాలను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ వసుమతి మాట్లాడుతూ సమాజంలో ఆసరా కోసం ఎదురుచూస్తున్న వారికి గొప్ప ప్రేమతో చిన్న పనులు చేయడం, ప్రేమగా ఉండటం, సేవ చేయడమే లక్ష్యంగా క ృషి చేస్తున్నామని తెలిపారు . ఆసరా లేని వ ృద్ధులకు ఆహార భద్రత కల్పించడం, వారికి ఆనందం పంచడం, సమాజంలో మానవతా విలువలను పెంపొందించడం ద్వారా వారిలో ఉన్న లోటును కొంతవరకు తీర్చవచ్చు అని తెలిపారు. ప్రజలు యువత ప్రతి ఒక్కరూ సందర్భం ఏదైనా కానీ సమాజంలోని నిరాశ్రయులకు వృద్ధులకు వితంతువులకు అనాథలకు అండగా నిలబడి అంతరించిపోతున్న మానవత్వాన్ని బ్రతికించాలని సర్పంచ్ కోరారు .

## పూర్వ విద్యార్థుల అపూర్వ, ఆత్మీయ సమ్మేళనం




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులోని తమ్మన మల్లికార్జున రావు ఉన్నత పాఠశాలలో ఆదివారం 1974..79 పూర్వ విద్యార్థుల, గురువుల, అపూర్వ ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని సమ్మేళనం నిర్వాహకులు తూనుగుంట్ల రమేష్, తూనుగుంట్ల మల్లికార్జునరావు (చినబాబు)శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పటి ఐదు సంవత్సరాల కాలంలో పాఠశాలలో విద్యనభ్యసించి పలు ప్రాంతాలలో నున్న అప్పటి బాల్యమిత్రులతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. అదే విధంగా అప్పటి గురువులను ఘనంగా సత్కరించి వారి ఆశీర్వ చనాలు తీసుకోవడం జరుగుతుందని వారు ఇరువురు పేర్కొన్నారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మన విద్యాలయం, మన విశ్వాలయం, మన గురు వులు..మన మార్గదర్శకులు, మన పాఠశాల, మన స్నేహశాల లో గత స్మ ృతులను గుర్తుతెచ్చుకొని వర్తమానాన్ని వర్తించి, ఆస్వాదిద్దామని, ఆనంది ంచి, ఆనందాన్ని పంచు కోవటం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

## రహదార్ల వెంట 5 వేలు మొక్కలు



నగరం, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్థానిక మండలంలోని వివిధ రహదారుల వెంట 5 వేలు మొక్కలు నాటేందుకు రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ శ్రీకారం చుట్టారు. శనివారం మండల కేంద్రమైన నగరం శివారు ఇంకొల్లువారిపాలెం నుంచి సజ్జావారిపాలెం వరకు గల 8 కిలో మీటర్ల పొడవున 4 వేల మొక్కలు, ఆర్ఎం డ్రెయిన్ నగరం వంతెన నుంచి అద్దంకివారిపాలెం వరకు గల 3 కిలో మీటర్ల పొడవున వేయి మొక్కలు నాటారు. ఎంపీడీఓ ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ మొక్కలు పెంచటంతో మనిషి మనుగడకు ప్రాణవాయువు అందుతుందని, రహదార్ల వెంట గల ఆరు గ్రామాల్లో ఎంజిఎన్ఆర్ఇజిఎస్‌లో పనిచేసే ఉపాధి క్షేత్ర సహాయకులను గుర్తించి మొక్కల పెంపకం బాధ్యతను అప్పగించామన్నారు. తద్వారా 11,120 మంది శ్రామికులకు ఉపాధి లభించిందన్నారు. కార్యక్రమంలో బెల్లంవారిపాలెం, ఏలేటిపాలెం గ్రామాల సర్పంచ్‌లు పరిశా శివరాంబాబు, పఠాన్ జాఫర్, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దేవస్థానానికి రూ. 50 వేలు వెండి సామాను బహుకరణ

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంకు ఒంగోలుకు చెందిన రిటైర్డ్ టీచర్ నగర్ల వెంకటరామయ్య ధర్మపత్ని విజయలక్ష్మి స్వామివారికి వెండి గిన్నె ,ప్లేటు, స్పూను, గంట, మొదలైనవి 50 వేల రూపాయల వెండి సామాను పాలకమండలి అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకర్‌రావుకు అందజేశారు. తదనంతరం స్వామివారి నిత్యాన్నదాన పథకానికి 10,116.00/ కూడా అందజేశారు. ఈ సందర్భంగా వచ్చిన దాతలు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు దూళిపాళ్ల వెంకటరత్నం, గోపి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## ముస్లిం సమైక్య వేదిక ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ




బాపట్ల మేజర్‌న్యూస్: పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ముస్లిం సమైక్య బాపట్ల జిల్లా గౌరవాధ్యక్షులు అల్లాబక్షి. బాపట్ల ముస్లిం సమైక్య వేదిక ఆధ్వర్యంలో శనివారం నిరుపేదలకు ఫుట్పాత్ పోయింది నిద్రించే బిచ్చగాళ్లకు గౌరవ అధ్యక్షులు అల్లా బక్షి చేతుల మీదుగా సుమారు 120 మంది నిరుపేదలకు దుప్పట్లు అందజేశారు. ముస్లిం సమైక్య బాపట్ల జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని ప్రచార కార్యదర్శి పటాన్ మహమ్మద్ ఖాన్ పాల్గొన్నారు.



## సెమీ ఫైనల్స్‌కు కోటయ్య గౌడ్ జంట

గిద్దలూరు, మేజర్‌న్యూస్: హైదరాబాద్‌లో జెవికె వారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఆలిండియా సీనియర్ టెన్నిస్ అసోసియేషన్ టోర్నమెంట్‌లో సెమీఫైనల్‌కు చేరిన కోటయ్య గౌడ్, చంద్రశేఖర్ జంట 65సంవత్సరాల విభాగంలో రమేష్ బాబు, ఐదయ్య జంటపై 9-3 స్కోర్‌తో విజయం సాధించి సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నారు. ఈసందర్భంగా ప్రకాశం జిల్లా లాన్‌టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డా.జికె మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కోటయ్య గౌడ్ టెన్నిస్ క్రీడలో సాధిస్తున్న విజయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ యువ టెన్నిస్ క్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. గిద్దలూరు టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డా.సిహెచ్ రంగారెడ్డి, రిక్రియేషన్ క్లబ్ కోశాధికారి త్రిమూర్తరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఖాదర్ బాషా, ఉపాధ్యక్షులు శివప్రసాద్, కోశాధికారి రంగయ్య, మహేష్, చంద్రశేఖర్, టపావళి, రాఘవులు, డా.శ్రీనివాసులు, రామచంద్రారెడ్డి, కోచ్ మురళీమోహన్ రెడ్డి, డా.సందీప్ డా.సతీష్, ప్రదీప్ రెడ్డి, అబ్దుల్లా శ్రీనాథ్‌రెడ్డి తదితరులు టెన్నిస్ క్రీడాకారులు తమ హృదయపూర్వక అభినందనలు తెలియచేశారు.

## 15న వాజ్‌పేయి విగ్రహావిష్కరణ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఈనెల 15వ తేది భారతదేశ మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి శతజయంతి సందర్భంగా ఒంగోలులో ఏర్పాటు చేస్తున్న విగ్రహావిష్కరణకు గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డిని ఆహ్వానించారు. గిద్దలూరు నియోజకవర్గంలోని ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నరాల శ్రీనివాసరెడ్డి, పిడతల రమేష్ రెడ్డి, జెవి నారాయణ, దూదేకుల బాదుల్లా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిక్షదాతలకు స్వాముల అభినందనలు

సియస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సియస్‌పురంలోని పామూరు వెళ్లే రహదారి నందు గల అయ్యప్పస్వామి పీఠం నందు అయ్యప్ప, శివ, ఆంజనేయ, భవానీ, గోవింద మాలధారణ స్వాములకు మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన మారెళ్ల నారాయణ కృష్ణమోహన్ రావు, దీప్తి దంపతులు శనివారం స్వాములకు బిక్షవసతి కల్పించారు. ఈ సందర్భంగా పీఠం గురుస్వాములు బిక్షదాతలను కుటుంబ సభ్యులను పీఠం శేష వస్త్రంతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలధారణ స్వాములు, బిక్షదాతలు, స్థానికులు ఉన్నారు.



# సమస్యల పరిష్కారం దిశగా 'ప్రజాదర్బార్'

**ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే ముత్తుముల**




గిద్దలూరు, మేజర్ న్యూస్: పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమలో శాసనసభ్యులు, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రజల సమస్యలు తెలుసుకొని వారి నుండి నేరుగా వినతులు స్వీకరించారు. నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే ముత్తుముల పేర్కొన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ సందర్భంగా నియోజకవర్గంలోని గ్రామాల నుండి ప్రజలు హాజరై తమ సమస్యలు, వినతులను ఎమ్మెల్యేకి అర్జీ రూపంలో తెలియచేశారు. పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, రెవిన్యూ, వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు, గ్రామాభివృద్ధికి సంబంధించి ఎదురవుతున్న ఇబ్బందులపై వచ్చిన విజ్ఞప్తులను ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజలు ఇచ్చిన వినతులను వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశించారు.

# ఘనంగా క్రిస్మస్ సంబరాలు



పెద్దదోర్నాల, మేజర్ న్యూస్: మండల పాస్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ సంబరాలు ఘనంగా దేవునికి మహిమకరంగా జరిగాయి. ముఖ్య వర్తమానికులుగా మార్కాపురం నుంచి విచ్చేసిన అపోస్తులు మంచా ఏలియా క్రిస్మస్ సందేశం అందించారు. విశిష్ట అతిథిగా హైదరాబాద్ నుంచి విచ్చేసిన రెవ.జినుకూటి జాన్‌బాబు మాట్లాడుతూ చీకటి అనగా పాపములో ఉన్న ప్రజలను వెలుగు సంబంధులుగా మార్చుట కొరకై యేసుక్రీస్తు ఈ లోకానికి వెలుగుగా వచ్చాడని, ప్రజలందరూ వెలుగు మార్గమైన యేసుక్రీస్తు అడుగుజాడల్లో నడవాలని ఒకరి యెడల మరి ఒకరు ప్రేమ కలిగి ముందుకు సాగాలని శుభాకాంక్షలు తెలియచేసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ గ్రాండ్ క్రిస్మస్‌లో జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ డైరెక్టర్ బిషప్ రెవ.డా.గుర్రం శేఖర్ మాట్లాడుతూ మంచితనం, నీతి, సత్యమును కలిగి జీవించాలని తెలియచేశారు. దోర్నాల మండల పాస్టర్స్ యూనియన్‌లో ఉన్న సేవకులను ప్రేమించి అతిథులుగా విచ్చేసిన సెంట్రల్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ సింగా రాజేష్, దోర్నాల టౌన్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ చాట్ల గంగయ్య క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసి ఇద్దరు సహోదరులు రాజేష్, గంగయ్య యూనియన్‌లోని సేవకులను ప్రేమించి నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ గ్రాండ్ క్రిస్మస్‌లో పాస్టర్స్ యూనియన్ అధ్యక్షులు పూర్ణకంటి జేమ్స్, గౌరవ అధ్యక్షులు రెవ.వై.ఇశ్రాయేల్, వైస్ ప్రెసిడెంట్ బుట్టి పాల్ స్పర్జన్, సెక్రటరీ సింగ్ ఏసన్న, జాయింట్ సెక్రటరీ ఎలకపాటి రంజిత్ రాజ్, ట్రెజరర్ ఎలకపాటి ప్రేమన్న, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు సింగా యేసుదానం, మేడిపల్లి అశోక్ కుమార్, దుండి డేవిడ్ రాజ్, సింగా నాగరాజు, రెవ.రూబెన్, పాస్టర్ బి.యస్.అగస్టీన్, యూనియన్ సేవకులు అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్‌అదాలత్‌లో 1411 కేసులు పరిష్కారం



కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. కనిగిరి కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 1411 కేసులు పరిష్కారమైనట్లు జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి.రూపశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా క్రిమినల్ కేసులు 103, సివిల్ కేసులు 17, భరణ కేసులు 3, గృహహింస కేసులు 2, చెక్ బౌన్స్ కేసులు7, ఎస్‌టిసి 1279 కేసులను ఇరువర్గాల వారిని రాజీ కుదిర్చి పరిష్కరించినట్లు జడ్జి తెలిపారు. కక్షలకు వెళ్లకుండా రాజీ మార్గంలో వెళ్లి రాజమార్గాన్ని అనుసరించాలని రాజీ మార్గమే రాజమార్గం అని లోక్ అదాలత్‌లో రాజీ పడితే ఇరు వర్గాల గెలిచినట్లే అని కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి బి.రూపశ్రీ అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయ సేవాధికార సంస్థ ప్యానల్ న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్‌లో సత్తాచాటిన ఆముక్త

**అభినందించిన కలెక్టర్ పి.రాజాబాబు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పట్టణానికి చెందిన పివిఆర్ బాలికల ప్రభుత్వ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థినీ ఆముక్త జర్మనీలో నిర్వహించిన అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్‌లో తన తొలి ఓపెన్ మహిళా ఇంటర్నేషనల్ మాస్టర్ నార్మ్ సాధించి విశేష ప్రదర్శన చూపింది. ఈ విజయాన్ని పురస్కరించుకొని ప్రకాశం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఆయుక్తను ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు.





## 1100 సేవలను వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: మీకోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు శనివారం ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## రామగోపాలపురం నీటి ట్యాంక్ శుభ్రత




వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి స్ఫూర్తితో వెలిగండ్ల మండలంలోని రామగోపాలపురం గ్రామ పంచాయతీలో జల సురక్ష కార్యక్రమంలో భాగంగా ఓవర్ హెడ్ ట్యాంక్ లోపల భాగం బ్లీచింగ్ పౌడర్‌తో శుభపరిచారు. అలాగే పిచ్చిమొక్కలను తొలగించి బ్లీచింగ్ స్ప్రే చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొబ్బ తిరుపతమ్మ, మండల తెలుగు యువత అధ్యక్షులు బొబ్బా రమణారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి ఆర్.గంగాధర్, డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జనార్ధన్ రాజు. పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో ఎమ్మెల్యే ఉగ్ర



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని మొగళ్లూరులో షేక్ సుభాని కుమారుడు, మొగుళ్లూరు 58వ బూత్ కన్వీనర్ షేక్ సందాని బాషా, తమ్ముడు షేక్ షరీఫ్(రేగులచిలక విఆర్వో) వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టిడిపి అధ్యక్షులు కేంద్ర ఇంద్ర భూపాల్ రెడ్డి, మాజీ మండల తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి, జర్నలిస్టు షేక్ మస్తాన్ షరీఫ్, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్, షేక్ మౌలానా ఆజాద్, మండల మైనార్టీ సెల్ షేక్ మజహర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీయే రాజమార్గం

**లోక్‌అదాలత్‌తో 983 కేసులు పరిష్కారం**

దర్శి, మేజర్‌న్యూస్: చిన్న చిన్న విషయాలకు గొడవలు పడొద్దు అని శాంతియుతంగా సమస్యల పరిష్కరించుకోవాలని అన్నింటికి రాజీనే రాజమార్గమని సీనియర్ సివిల్ జడ్జి ఎస్.శివశంకర్‌రెడ్డి అన్నారు. దర్శికోర్టు భవనాల సముదాయంలో శనివారం జాతీయ మేఘ లోక్ అదాలత్ కార్యక్రమం జరిగింది. ఈ అదాలత్‌లో 983కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి కె.నిఖిత, అడ్వకేట్‌లు పరిటాల సురేష్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్ట్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు






రేపల్లె, మేజర్‌న్యూస్: యేసుక్రీస్తు జననాన్ని గుర్తుచేసుకోవడం, ప్రేమ, శాంతి సందేశాన్ని పంచుకోవడం, క్రిస్మస్ పండుగ వాతావరణాన్ని ముందుగానే ఆస్వాదించడమే సెమీ క్రిస్మస్ అని పేటేరు విచారణ గురువులు రెవ. ఫాదర్ క్రాంతి తెలిపారు. శనివారం స్థానిక మౌంట్ ఫోర్ట్ పాఠశాల నందు సెమీ క్రిస్మస్ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు క్రీస్తు జననం గురించి నాటిక రూపంలో ఎంతో అర్థవంతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పేటేరు విచారణ గురువులు రెవ. ఫాదర్ క్రాంతి మాట్లాడుతూ ప్రేమ శాంతి సమాధానం ప్రతి ఒక్కరికి అందించాలని ఏసుక్రీస్తు ప్రభువు వారు అందరికీ చెప్పారని ప్రభువు సూక్తులు ప్రతి ఒక్కరం పాటించి సమాజాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సమాజంలో ఎలాంటి అస్మానతలు లేకుండా కలిసిమెలిసిగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని అన్నారు. ఏసుప్రభు యొక్క జననాన్ని క్రీస్తు సందేశాన్ని విద్యార్థులకు ఎంతో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు క్రీస్తు జయంతి గురించి ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్ , వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ ప్రదీప్ రెడ్డి , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు శక్తి యాప్, డ్రగ్స్‌పై అవగాహన

వేటపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల ఎస్పీ బి.ఉమామహేశ్వరరావు ఐపీఎస్ ఆదేశాలు, చీరాల డీఎస్పీ మోయిన్ సూచనల మేరకు వేటపాలెం మండ లంలోని హొరిజాన్ పబ్లిక్ స్కూల్, సాయి నగర్‌లో శక్తి టీం అవగాహన కార్యక్రమం నిర్వహించింది. శక్తి టీం ఎస్సై హరిబాబు, కానిస్టేబుల్ కే.సుబ్బారావు విద్యార్థులకు శక్తి యాప్ వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం పొందే విధానాన్ని వివరించారు. అలాగే "డ్రగ్స్ వద్దు బ్రో ప్రచారంలో భాగంగా మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, పోక్స్ చట్టంపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, వేటపాలెం ప్రాంతంలో డ్రగ్స్‌పై నిఘా మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ డాక్టర్ పి.రవి కుమార్, ప్రెసిడెంట్ డాక్టర్ హరిని, హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## త్రో బాల్ పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళా టీచర్స్ టీం

వేటపాలెం, మేజర్‌న్యూస్: చీరాల డివిజన్ స్థాయి ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆటల పోటీలు శనివారం ఇంకొల్లు మరియు పమిడిపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఘనంగా ప్రారంభించినట్లు డివిజన్ క్రీడా కోఆర్డినేటర్ నాగేశ్వరరావు తెలియజేశారు. ఇంకొల్లు ఎంఈఓలు ఏ. శ్రీనివాసరావు, సామ్రాజ్యం, పంగులూరు ఎంఈఓ వీరాంజనేయులు, ఇంకొల్లు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జి. బాలకృష్ణ చీరాల డివిజన్ స్థాయి ఆటల పోటీలను ప్రారంభించారు. త్రో బాల్ ఫైనల్ పోటీలలో సంతమంగులూరు మండలం మహిళా టీచర్స్ టీం బల్లికురవ మండలం టీచర్స్ టీం పై విజయం సాధించి విజేతలుగా నిలిచారు. పురుష ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలు రేపు కూడా కొనసాగి, ఫైనల్ ఫలితాలు రేపు తెలియజేయబడతాయి. ఈ ఆటల పోటీలను బాపట్ల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ కె. ప్రతిమ, పిఈటి రాజ్యలక్ష్మి మరియు 13 మండలాల క్రీడా కోఆర్డినేటర్లు నిర్వహించారు.

## అటల్ - మోడీ సుపరిపాలన యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



అద్దంకి, మేజర్‌న్యూస్: భారతరత్న మరియు మాజీ భారత ప్రధాని శ్రీ అటల్ బిహారీవాజ్ పేయి శతజయంతి కార్యక్రమాలలో భాగంగా అటల్–మోడి సుపరిపాలయాత్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ డిసెంబర్ 11 నుండి 25 వరకు బస్సు యాత్ర చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా డిసెంబర్ 16న బాపట్ల జిల్లాలో పర్యటిం చడం జరుగుతుందనీ బిజెపి ప్రధాన కార్యదర్శి పరుచూరి శ్రీనివాసరావు తెలిపారు. అద్దంకి నియోజకవర్గ కార్యాలయంలో పోష్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గంలో అన్నీ మండలాలలో ఉన్న మండల అధ్యక్షులు అద్దంకి నియోజకవర్గ జనసమీకరణ కన్వీనర్లు ఆయా మండలాలో ఉన్న కూటమి నేతలందరిని కలుపుకొని డిసెంబర్ 16న బాపట్ల జిల్లాలో జరిగేటటువంటి అటల్ మోడి సుపరిపాలన యాత్రలో భాగంగా బాపట్ల పట్టణంలో వాజ్ పేయి కాంశ్యవిగ్రహ ఆవిష్కరణ మరియు బహిరంగ సభకు భారీఎత్తున కూటమి నేతలు హాజరయ్యే విధంగా జన సమీకరణ చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో అద్దంకి అసెంబ్లి ఇంచార్జ్ జాగర్లమూడి యలమందరావు, అద్దంకి పట్టణ అధ్యక్షులు షేక్ కాలేషాబాబు విరాట్, సుబ్రహ్మణ్యం, కొండ్రగుంట శ్రీనివాసరావు, గుర్నాదం వెంకటేశ్వర్లు మరియు కొత్తమాసు నాగరాజు, మందలపు గిరి, రమణ పాల్గొన్నారు.



## లోక్ అదాలత్‌లో 1608 కేసులు పరిష్కారం

రేపల్లె, మేజర్‌న్యూస్: జాతీయ లోక్ అదాలత్ లో 1608 కేసులు పరిష్కరించబడినట్లు సీనియర్ సివిల్ జడ్జి ఎస్ పి డి వెన్నెల తెలిపారు శనివారం న్యాయస్థానాల సముదాయంలో జాతీయ లోకదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి వెన్నెల మాట్లాడుతూ ఇందులో సివిల్ కేసులు.59 క్రిమినల్ కేసులు.1547, ప్రీ లిటిగేషన్ కేసులు..2 మొత్తం 1608.. కేసులు పరిష్కరించబడినాయి. అప్పటికప్పుడే కేసులు పరిష్కరించడమే కాకుండా కక్షిదారులకు 80 లక్షలు రూపాయలు లబ్ధి చేకూరిందని న్యాయమూర్తి తెలిపారు.. ఈ అదాలత్ నందు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గీత సాయి శ్రీ వాణి అదనపు జూనియర్ సివిల్ జడ్జి గీతా భార్గవి న్యాయవాదులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గరికపాటి గిరిధర్, ఉప్పాల శ్రీనివాసరావు ఎం కృష్ణారామ్ న్యాయవాదులు బ్యాంకు అధికారులు. కోర్టు సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వాహనచోదకులు శిరస్త్రాణం ధరించాలి

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనాదారులు ప్రతి ఒక్కరు శిరస్త్రాణం ధరించడం వలన కలిగే ప్రయోజనాలు వాహనదారులకు ఎస్ఐ వెంకట శివకుమార్ వివరించారు. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పి రామాంజనేయులు సూచనల మేరకు శనివారం చందోలు రెడ్డిపాలెం టోల్ ప్లాజా వద్ద మర్రి వెంకటశివకుమార్ వాహన తనిఖీలు నిర్వహించారు. శిరస్త్రాణం లేకుండా ప్రయాణించే వాహనదారులకుశిరస్త్రాణం ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరించారు. అలాగేశిరస్త్రాణం లేకుండా వాహనం నడిపే వారికి చలానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదం వల్ల ఎవరు మరణించకూడదని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించామని ఎస్ఐ తెలిపారు. ద్విచక్ర వాహనాలు తప్పనిసరిగాశిరస్త్రాణం ధరించి వాహనానికి సంబంధించిన వాహన పత్రాలు వాహనంలో ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదంలో ఎవరు మరణించకూడదని సంకల్పంతో జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర ఆదేశాల మేరకు డిఎస్పి గోగినేని రామాంజనేయులు సూచనలతో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్సై తెలిపారు.

## కంప్యూటర్ యుగంలో చిత్రకారుడి జీవన పోరాటం



వేటపాలెం, మేజర్‌న్యూస్: బ్రహ్మ రాసే రాతకూడా ఇంత అందంగా ఉండదేమో అనిపించేలా అక్షర సుమాలతో, జీవకళ ఉట్టిపడే చిత్రాలతో మూడుదశాబ్దాలుగా కళారంగానికి సేవలందిస్తున్న ప్రతిభావంతుడు చిత్రకారుడు గుడిమోటి శేఖర్. బాపట్ల జిల్లా వేటపాలెం మండలం, వేటపాలెం గ్రామానికి చెందిన గుడిమోటి శేఖర్ దేవాలయాల గోడలపై చిత్రించిన దేవతామూర్తుల రూపాలు స్వర్గలోకం నుంచి భూలోకానికి ముక్కోటి దేవతలు దిగివచ్చినట్లుగా కనిపిస్తాయని భక్తులు కొనియాడుతున్నారు. గోడలపై పెయింట్‌తో మహాత్మా గాంధీ, అల్లూరి సీతారామరాజు, సర్దార్ వల్లభాయ్ పటేల్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయుల చిత్రాలతో పాటు ప్రముఖ కళాకారుడు డి.వి. సుబ్బారావు చిత్రాలను అత్యంత నైపుణ్యంతో ఆవిష్కరించి ప్రజల మన్ననలు పొందారు చిత్రకారుడు గుడిమోటి శేఖర్. గత 30 ఏళ్లుగా అనేక వ్యాపార, వాణిజ్య సంస్థలకు చేతితో సైన్‌బోర్డులు తయారు చేస్తూ కుటుంబ జీవనాన్ని సాగించిన ఆయన, సంప్రదాయ కళకు చిరునామాగా నిలిచారు. అయితే కాలక్రమేణా కంప్యూటర్ టెక్నాలజీ విస్తరించడంతో ఫ్లెక్సీ బ్యానర్లు, డిజిటల్ సైన్‌బోర్డులు మార్కెట్‌ను ఆక్రమించాయి. దీని ప్రభావంతో సంప్రదాయ చిత్రకారులకు పని దొరకని పరిస్థితి నెలకొంది. ఒకప్పుడు చేతి కళకు ఉన్న గౌరవం నేడు కనుమరుగవుతోందని గుడిమోటి శేఖర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి సంప్రదాయ కళాకారులను గుర్తించి వారికి ఆర్థిక చేయూత, ప్రోత్సాహక పథకాలు అందించి వారి కళను పరిరక్షించాలని కళాభిమానులు కోరుతున్నారు. కుంచెకు విలువ తగ్గకుండా కళాకారుడి జీవనానికి భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



## నిబంధనల ప్రకారం మద్యం విక్రయాలు జరగాలి

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: ప్రభుత్వ నిబంధనల మేరకు మద్యం దుకాణాల్లో విక్రయాలు జరగాలని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ కే విజయ అన్నారు. శనివారం వేమూరు ఎక్స్జైస్ స్టేషన్ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం దుకాణాల విక్రయాల్లో జరుగుతున్న తీరుతెన్నులను అడిగి తెలుసుకు న్నారు. స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు వివరాలు,లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించబడిన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సురక్ష యాప్ వినియోగంపై వినియోగదారులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా రికార్డులను ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమెతో పాటు ఎక్సైజ్ సీఐ ఏ రవి,ఎస్సై శ్రీరామ్ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తేజపరిచిన కేంద్రీయ విద్యాలయ విద్యార్థుల సంస్కృతి ప్రదర్శనలు




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం సూర్యలంక ఎయిర్పోర్ట్ స్టేషన్ పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ 41వ యాన్యువల్ డే వేడుకలు శనివారం ఎంతో ఘనంగా జరిగాయి ముఖ్యఅతిథిగా బాపట్ల ఎయిర్ ఫోర్స్ స్టేషన్ గ్రూప్ కెప్టెన్ జి కె. గెడ్డ హాజరయ్యారు వారికి సాదరంగా స్వాగతం పలికిన ప్రిన్సిపాల్ కే మృదుల. యానిమల్ డే ముఖ్య అతిథిగా పాల్గొన్న బాపట్ల ఎయిర్ ఫోర్స్ స్టేషన్ గ్రూప్ కెప్టెన్ జికె గెడ్డను స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు గౌరవ ఆహ్వానంతో స్వాగతం పలికారు. క్రీడలు, వ్యాసరచన వివిధ భాషల్లో ప్రావీణ్యం పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థినులకు, ఉత్తమ ఉపాధ్యాయులకు జ్ఞాపికలు సర్టిఫికెట్లు గ్రూప్ కెప్టెన్ జీకే గెడ్డ బాపట్ల కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ కే మృదుల చేతుల మీదుగా అందజేశారు. దేశంలో ఏ మూలాన వెళ్లిన కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు తమ ప్రతిభ చాటిన వారు ఉంటారని దేశ ప్రగతి కొరకు విద్యార్థులు తమ ప్రతిభ చాటుతూ ముందంజుకు వెళ్లాలని అన్నిటిలో ప్రతిభ చాటాలని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు అనంతరం విద్యార్థినీ విద్యార్థులు వివిధ సంస్కృతి పలు ప్రదర్శన కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.






# ఒంగోలులో సిపిఐ భూపోరాటం

**నివేశన స్థలాల కోసం ఎర్ర జెండాలతో కదంతొక్కిన పేదలు**

**11 ఎకరాల ఇనాం భూమి ఆక్రమించేందుకు ప్రయత్నం**

**అడ్డుకున్న పోలీసులు, సిపిఐ నేతలు, ప్రజలకు మధ్య వాగ్వివాదం**

**పేదలందరికి ప్రభుత్వం ఇళ్ళ స్థలాలు ఇవ్వాల్సిందే: రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య**

ఒంగోలు, మేజర్‌న్యూస్ :సిపిఐ ఆధ్వర్యంలో పేదలు ఇనాం భూమిని ఆక్రమించారు. సర్వే నంబర్లు 186, 187, 188లో 11 ఎకరాల్లో భూమిలో ఎస్టీ, ఎస్సీ, బిసి, మైనార్టీలకు చెందిన పేదలు సిపిఐ జెండాలు పాతారు. అడ్డుగా ఉన్న చెట్లను, రాళ్ళను తొలగించారు. స్థలాన్ని చదును చేశారు. దీంతో విషయం తెలుసుకున్న రెవెన్యూ యంత్రాంగం, పోలీసు సిబ్బంది ఆగమేఘాల మీద ఘటన స్థలానికి విచ్చేసి వెంటనే ఖాళీ చేయించాలని హుకుం జారీ చేశారు. దీంతో సిపిఐ నాయకులు, పోలీసుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. పేదల పట్ల పోలీసులు, అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్న తీరును చూసి పేద మహిళలు జాతీయ రహదారిపై కూర్చొని తమ నిరసనను తెలియజేశారు. సమస్య పరిష్కారానికి తహశీల్దార్ కార్యాలయం వద్దకు రావాలని అధికారులు విజ్ఞప్తికి ఎర్ర జెండాలతో భారీగా ర్యాలీ ప్రారంభం అయి అక్కడకు చేరుకున్నారు. ఆర్డీవో, తహశీల్దార్, రెవెన్యూ అధికారులు తమకు బుధవారం వరకు సమయం ఇవ్వాలని, రికార్డులన్ని పరిశీలించి పేదలకు న్యాయం చేస్తామని, లబ్ధిదారుల లిస్టు కూడా ఇవ్వాలని సిపిఐ నాయకులను కోరారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేస్తున్న వారిని వదిలేసి పేదల ఇళ్ల కోసం వచ్చిన వారిపై దౌర్జన్యానికి దిగడం దారుణం అన్నారు. పేదలకు నివేశ స్థలాలు దక్కే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సహాయ కార్యదర్శి ఆర్. వెంకట్రావు, ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. రామకృష్ణ, మౌలాలి, సాలర్, నల్లూరి మురళీ, ఎం. విజయ, ముత్తన అంజయ్య, దాసరి ఆంజయ్య, సుబ్బారెడ్డి, నూనె జగన్మోహన్‌రావు, ప్రభాకర్, అనంతలక్ష్మీ, కట్టా ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు – ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న**

ఒంగోలు మండల పరిధిలోని ముక్తి నూతలపాడు, 186 సర్వే నంబరులో సిపిఐ నాయకులు, కొందరు ప్రజలు అనధికారకంగా గుడిసెలు వేస్తున్నారన్న సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకొని ఆక్రమణలను ఆపడం జరిగిందని, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న తెలిపారు. ఒంగోలులోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ పిన్నిక మధుసూదన్‌రావు, సర్వేయర్ నాళం వెంకటేశ్వర్లుతో కలిసి ఆర్డీవో మీడియా సమావేశంతో పలు విషయాలు మాట్లాడారు. సిపిఐ నాయకులతో మాట్లాడటం జరిగిందని ఆ స్థలం ఎన్ఎస్పీకి చెందిన ప్రభుత్వ భూమి అని పేర్కొన్నారు. 16వ తేదీన బుధవారం ఒంగోలు కార్యాలయంలో వారితో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. వారితో చర్చలు జరిపి ప్రభుత్వ నియమాల ప్రకారం వారికి ఇళ్ల స్థలాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవ్వరైనా సరే ప్రభుత్వ భూములను ఆక్రమించిట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు నివేశ స్థలాలు లేవని సిపిఐ నాయకులు తమ దృష్టికి తీసుకొచ్చారని, వారికి ప్రభుత్వం ద్వారా నివేశ స్థలాలు అందే విధంగా చూస్తామని తెలియజేశారు.

## ఎంపి మాగుంటను సత్కరించిన ఎమ్మెల్యే బిఎన్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయకుమార్ కార్యాలయంలో శనివారం ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసుల రెడ్డి స్థానిక ఎమ్మెల్యే విజయకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి ఎమ్మెల్యే విజయకుమార్ ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డిని సత్కరించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు పలు రంగాలపై సమీక్షించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమైక్య అధ్యక్షుల మండవ జయంతి బాబు, మద్దిపాడు మండల టిడిపి అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా జగన్మాత పి.సురేష్‌దేవి అమ్మవారి ఆరాధన మహోత్సవాలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి లో జగన్మాత ఈశ్వరి దేవి అమ్మవారి గురుపూజ ఆరాధన మహెూత్సవం జగన్మాత శ్రీ ఈశ్వరీ అమ్మవారి236వ ఆరాధన గురుపూజ మహెూత్సవాలలో భాగంగా చీమకుర్తిలోనే వేంచేసియున్న శ్రీ కామాక్షమ్మ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠమునందు శ్రీ ఈశ్వరి మహాదేవి ఆరాధన మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం ఎనిమిది గంటల నుండి శీతల యంత్ర పూజ, గణపతి పూజ, అమ్మవారి అభిషేకం, అష్టోత్తర శతనామావళి, కుంకుమ పూజ తదితరాలు జరిగినవి. తదుపరి మహా నైవేద్యం, ప్రసాద వితరణ జరిగిందని చీమకుర్తి నగర్ విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీ సామల మల్లికార్జున శ్రీ పతకమూరి మల్లికార్జున, వారి కార్యవర్గ సభ్యులు తెలియజేశారు. దీనిలో చీమకుర్తి మండల విశ్వబ్రాహ్మణలు, భక్తులు వందలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## ఎంపి మాగుంటను కలిసిన సుచిత్రా వీరయ్యచౌదరి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంటను శనివారం ఒంగోలులోని కార్యాలయంలో జిల్లా గ్రంథాలయం సంస్థ ఛైర్మన్ సుచిత్ర వీరయ్యచౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్చం అందజేశారు. అందరి సహకారంతో నాకు ఈ పదవి వచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందభంగా సుచిత్రకు ఎంపి మాగుంట అభినందనలు తెలియజేశారు. ఆమె వెంట రైతు అధ్యక్షులు ఇంటూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## కెవిఎన్ఎల్ పాఠశాలలో మోడల్ టెస్ట్ పేపర్లు పంపిణీ



సియస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలం వారిపల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) ఆధ్వర్యంలో కోవిలంపాడు గ్రామానికి చెందిన పాఠశాల పూర్వ విద్యార్థి సయ్యద్ నౌషద్ ఆర్థిక సహకారంతో ముద్రించిన మోడల్ టెస్ట్ పేపర్లను పదవ తరగతి విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత పరీక్షలలో సులభతరంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత పరీక్షలలో సులభతరంగా పరీక్షలు రాయడానికి అదేవిధంగా మంచి ఫలితాలు సాధించడానికి మోడల్ టెస్ట్ పేపర్లు ఉపయోగపడతాయని విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## నాగరాజుకుంటలో టిడిపి నాయకులు సంబరాలు

**సీఎం, ఎమ్మెల్యే కందుల చిత్రపటాలకు పాలాభిషేకం**



కొనకనమిట్ల, మేజర్ న్యూస్: మార్కాపురం జిల్లా ఏర్పాటుకు ఆమోదం తెలపటం పట్ల నాగరాజుకుంటలో టీడీపీ నాయకులు శుక్రవారం రాత్రి సంబరాలు నిర్వహించారు. ఎన్నికల్లో మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తానని ఇచ్చినహామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసానిరామిరెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి జిల్లా ఏర్పాటు చేయటం అభినందనీయమని వారి క ృషిని కొనియాడారు. టిడిపి మండల కన్వీనర్ మూర బోయిన బాబురావు మాట్లాడుతూ వెనుక కబడిన ప్రాంతాన్ని జిల్లాగా ఏర్పాటు చేయటం హర్షనీయమని, నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. జిల్లా ఏర్పాటు ఆమోదించటం పట్ల క ృతజ్ఞతగా సీఎం, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిలను కొనియాడారు. గ్రామంలోని నాయకులు కార్యకర్తలు, మహిళలు సీఎం, ఎమ్మెల్యేకందుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఆనందోత్సవాలతో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలుగొండ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, మాజీ మండల టిడిపి కన్వీనర్ తాతి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, సర్పంచి కామసాని వెంకట సుబ్బారెడ్డి, రేగడిపల్లి సింగిల్ విండో అధ్యక్షులు కనకం నరసింహారావు, తెలుగు యువత నియోజకవర్గ నాయకులు మువ్వా కాటం రాజు, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్ నాయకులు వి శ్రీకాంత్ రెడ్డి, జవ్వాజి కాశీరావు, గురవయ్య, ముక్కాల వెంకట్రెడ్డి తిరుపతిరెడ్డి, లింగారెడ్డి, ఆవులూరి పుల్లారెడ్డి చెన్నారెడ్డి, బీసీ సెల్ మండల నాయకులు అంకాల రోశయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి నెల పింఛన్లు ఈనెల 31న పంపిణీ

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: డిసెంబర్ నెలకు సంబంధించి జనవరి 2026 1వ తేదిన జరుగు పించను పంపిణి ఒక రోజు ముందు అనగా డిసెంబర్ 31వ తేదిన ఉదయం 6.30 గంటలకు గ్రామ మరియు వార్డ్, సచివాలయ సిబ్బంది ద్వారా పించనుదారుని ఇంటి వద్దకే పింఛను పంపిణీ చేయబడుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా శనివారం తెలిపారు.ఈ సందర్భంగా సాయిబాబా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేర ఈనెల చివరి రోజు పింఛన్ పంపిణీ చేస్తారన్నారు. పించనుదారులు డిసెంబర్ 31వ తేదిన తమ తమ ఇంటి దగ్గరే ఉండి పించను సొమ్ము పొందగలరని ఆయన కోరారు.ఎవరు కూడా పింఛను కొరకు సచివాలయాలకు గాని మరియు ఏ ఇతర కార్యాలయాలకు గాని వెళ్ళవలసిన అవసరం లేదన్నారు.పించను పంపిణీ రెండు రోజులు అనగా ఈనెల 31 తేదీ మరియు నూతన సంవత్సరం జనవరి 02 తేదీ జరుగుతుందని సాయిబాబా తెలిపారు.మొదటి రోజే పించనుదారులందరికి పించను పంపిణీ చేస్తారని,సాంకేతిక సమస్యలు తలెత్తితే జనవరి రెండవ తేదీన పంపిణీ చేస్తారని ఆయన పేర్కొన్నారు.

## సెయింట్ ఆన్స్‌లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్



వేటపాలెం, మేజర్‌న్యూస్ : సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాలలో అధ్యాపకుల కోసం ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ యస్. లక్ష్మణరావు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిట్ వరంగల్ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎ. వేణుగోపాల్ హాజరై అవుట్‌కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ కో– పో అటైన్‌మెంట్ ప్రక్రియపై అధ్యాపకులకు అవగాహన కల్పించారు. అవుట్‌కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్విధానం ద్వారా విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపర్చే విధానాలను వివరించినట్లు ప్రిన్సిపాల్ డా. కె. జగదీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఇంటర్నల్ క్వాలిటీ అష్యూరెన్స్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించగా, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.


## ఎస్టీ యనాదులందరు అక్షరాశ్యులు అవ్వాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: చదువు,పొదుపు యూనిట్ లద్వారా ఎస్టీ యనాదులు అభివృద్ధి చెందుతారని అల్ ఇండియా యనాది మహానాడు మహిళా అధ్యక్షులు సావిత్రమ్మ అన్నారు. కర్లపాలెం పంచాయతీ తారకరామారావునగర్‌లో బాపట్ల జిల్లా అధ్యక్షులు కోమరగిరి నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మండల కమిటీని నియమించారు.మండల అధ్యక్షులుగా గోసాని శ్రీరాములు, ఉపాధ్యక్షులుగా వెంకట్రావు, సెక్రటరీగా ఏకసిరి ఆంజనేయులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ పూరేటి మణిక్యారావు,ఆరు జిల్లాల ఇంచార్జి చలివేంద్రం వెంకయ్య,బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు నక్కా వెంకటేశ్వరరావు,సంఘ నాయకులు పాల్గొన్నారు.

## వాహనాదారులు హెల్మెట్ ధరించాలి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: వాహనాలు నడిపే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నిజాంపట్నం ఎస్సై కందుల తిరుపతిరావు సూచించారు. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు శనివారం రోడ్డు ప్రమాదాల చర్యలో భాగంగా నో–యాక్సిడెంట్ డేలో భాగంగా నిజాంపట్నం బస్టాండ్ సెంటర్ నందు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వాహనాదారులందరు హెల్మెట్ ధరించాలన్నారు.



# జేఈఈ మెయిన్స్ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి





- సెంటర్లల్లో మౌళిక వసతులు తప్పని సరిగా ఉండాలి
- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో త్వరలో జరగనున్న ప్రతిష్టాత్మకమైన జేఈఈ మెయిన్స్ పరీక్షా కేంద్రాల్లో మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ అవసరమైన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పేర్కొన్నారు. శనివారం ఉదయం ఎస్పీతో కలిసి కలెక్టర్ జిల్లాలో జేఈఈ మెయిన్స్ పరీక్షాకు సంబంధించి ఏర్పాటు చేయనున్న పరీక్షా కేంద్రాలు ఒంగోలు నేషనల్ కౌన్సిల్ ఫర్ చర్చ్ సోషల్ యాక్షన్ ఇండియా కేంద్రాన్ని, క్విస్ ఇంజనీరింగ్ కళాశాల, రైజ్ కృష్ణ సాయి ప్రకాశం గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్, రైజ్ కళాశాల, పేస్, బ్రిలియంట్ ఎడ్యుకేషన్‌ను సందర్శించారు. ఒంగోలు నేషనల్ కౌన్సిల్ ఫర్ చర్చ్ సోషల్ యాక్షన్ ఇండియా సెంటర్‌నందు జరుగుతున్న ఏపి ఉపాధ్యాయ అర్హత పరీక్షను, అలాగే డిఆర్ఆర్ఎం స్కూల్‌లో జరుగుతున్న నవోదయ ఎంట్రన్‌స్ టెస్ట్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఏర్పాట్లను పరిశీలించారు. గతంలో వచ్చిన ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని బ్రిలియంట్ యాజమాన్యానికి సూచించారు. జేఈఈ మెయిన్స్ పరీక్ష ప్రతిష్టాత్మకమైన పరీక్ష కాబట్టి దానికి పరీక్షకు సంబంధించి మార్గదర్శకాలు పాటిస్తూ సంబంధిత అధికారులు జాగ్రత్తగా ఉంటూ అవసరమైన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టనున్నట్లు కలెక్టర్ పి. రాజాబాబు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ జిల్లాలో జరగనున్న జేఈఈ మెయిన్స్ పరీక్షకు సంబంధించిన 6 పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ వారితో కలిసి సందర్శించి పరీక్షా నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, విద్యాశాఖాధికారులు, పరీక్షల నిర్వహణకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి మాగుంటను కలిసిన ఎమ్మెల్యే బీఎన్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డిని సంతనూతలపాడు శాసన సభ్యులు బీఎన్ విజయ కుమార్ ఒంగోలులోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఇరువురు పలు విషయాలపై చర్చించుకున్నారు. బీఎన్‌తో పాటు బెజవాడ సురేష్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, బెల్లం సత్యం, ఆళ్ల శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సుందరం ఫైనాన్స్ 25ఏళ్ల వార్షికోత్సవ సంబరాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: సుందరం ఫైనాన్స్ 25 ఏళ్లు వార్షికోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. ఒంగోలులోని బ్రాంచ్‌లో ఈ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సుందరం ఫైనాన్స్‌లో మాకు నిలబెట్టేది కేవలం దీర్ఘకాలం కాదు, నిజాయితీ, న్యాయం, సేవ, నిబద్ధతో సేవలు అందించడంతోనే ఈ బ్రాంచ్ నిలబడిందని ఫైనాన్స్ ఆంధ్రా ప్రాంత ఉపాధ్యక్షులు, హెడ్ ఎస్ బాలసుబ్రహ్మణియన్ అన్నారు. 1997లో స్థాపింబడిన ఒంగోలు బ్రాంచ్ ఒంగోలులో ఆర్థిక ప్రాప్తిని విస్తరించడంలో కీలకపాత్ర పోషించిందని ఒంగోలు బ్రాంచ్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ప్రసాద్ వివిఎస్ఆర్‌కె అన్నారు. భవిష్యత్తులో కూడా సుందరం ఫైనాన్స్ ప్రజలకు ఇంకా చేరువ చేసేందుకు అనునిత్యం కృషి చేస్తామని తెలియజేశారు.

## పామూరు వైసిపికి ఎదురుదెబ్బ

**మొదటి పేజీ తరువాయి** తెచ్చుకున్నారు. తండ్రి అడుగుజాడల్లోనే యాదాల వెంకట సాయి కిరణ్ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను ఉన్నానని భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఉగ్ర చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు రహదారులు, మౌలిక వసతులు, సంక్షేమం, అభివృద్ధి సమన్వయ పాలన తనను తీవ్రంగా ఆకట్టుకున్నాయని సాయి కిరణ్ స్పష్టం చేశారు. పామూరు పట్టణం సమగ్ర అభివృద్ధికి తెలుగుదేశం పార్టీలో చేరడమే సరైన నిర్ణయమని తెలిపారు. అదే సమయంలో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరుస్తుండగా రానున్న రోజుల్లో మరిన్ని కీలక చేరికలు చోటుచేసుకునే అవకాశం లేకపోదని తెలుస్తోంది.

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్షలు

కనిగిరి, మేజర్‌న్యూస్: నవోదయ ప్రవేశ పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, చింతలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవోదయ ప్రవేశ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 854 మంది విద్యార్థులకు 338 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

## రైతుల కృషితోనే చివరి భూములకు సాగర్ జలాలు

అద్దంకి మేజర్‌న్యూస్: రైతుల కృషితోనే ఆయకట్టు చివర భూము లకు సాగర్ జలాలు అందించగలి గామని ముళ్ళమూరు డి ఈ పూర్ణ చంద్ అన్నారు. మోదపల్లి మేజర్ పరిధిలోని సాగర్ కాలువను పంట పొలాలను ఆయన కుటికలపూడి రైతులతో కలిసి పరిశీలించారు. 2018లో కొంతమేర సాగర్ జలాలు గ్రామానికి వచ్చాయని అయితే మరల పూర్తిస్థాయిలో ఇప్పుడే రావటమని రైతులు అధికారులతో ఉన్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ కొటకలపూడి సర్పంచ్ విక్రమ్, నీటి సంఘం అధ్యక్షుడు కోటా శివయ్య రైతుల సహకారంతోనే చివరి భూముల వరకు సాగునీరు అందించడం సాధ్యమైంది అన్నారు. గతం కన్నా రెండు వేల ఎకరాలకు అధికంగా ఈ ఏడాది సాగర్ జలాలు అందించామన్నారు. కొటికలపూడి పరిధిలోనే 500 ఎకరాలకు సాగునీరు అందించినట్లు తెలిపారు. పొగాకు, కంది, పెసర వంటి పంటలకు సాగర్ నీటిని అందించామన్నారు. ఆయనతోపాటు మోదేపల్లి నీటి పంపిణీ సంస్థ చైర్మన్ శ్రీనివాసరావు కంచర్ల వెంకట్రావు రైతులు ఉన్నారు.



# 40 వసంతాల ఆత్మీయ కలయిక



బాపట్ల, మేజర్‌న్యూస్: వ్యవసాయ కళాశాలలో తాము అభ్యసించిన విద్య తమను ఉన్నత శిఖరాలకు చేర్చిందని, ఆచార్యులు తమ విద్యాభివృద్ధికి, వ్యక్తిత్వ వికాసానికి తీసుకున్న శ్రద్ధ ఈనాటి తమ ఆత్మీయ కలయికకు దోహదపడిందని బాపట్ల వ్యవసాయ కళాశాల 1985 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు అన్నారు. వ్యవసాయ కళాశాలలో జరిగిన 1985వ బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశంలో శనివారం జరిగింది. తమ కళాశాల పట్ల తమ భక్తి భావాన్ని ప్రదర్శిస్తూ ఈ పూర్వ విద్యార్థుల కలయిక కళాశాలతో తమకున్న అనుబంధాన్ని మరింతగా పెంచిందని తెలిపారు. 40 వసంతాల ఈ ఆత్మీయ సమ్మేళనం పట్ల తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. 2014 సంవత్సరంలో గుంటూరు జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు నిర్వర్తించిన కాంతిలాల్ దండే, ప్రస్తుత అస్సాం ప్రభుత్వ చీఫ్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తున్న మొహమ్మద్ ఆరిఫ్ వంటి ఐ.ఏ.ఎస్. అధికారులు, ఎం.హెచ్. గంగాధర్, మహేష్ బాబు, దేవకుమార్, విజయ నిర్మల, డి. సురేంద్ర, ఆర్. డి.ప్రసాద్, కె.వి. గోపి కృష్ణ, డా. రామచంద్రారెడ్డి, రాజేశ్వరి, సునీత, డా. బి. ముకుందరావు, డా. జె.వి.రమణ, ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు, బ్యాంకు మేనేజర్లు, క్రీడాకారులు, కళాకారులు, వివిధ రం గాలలో నిష్ణాతులైన వారు పాల్గొన్న ఈ కార్యక్రమం ఆద్యంతం సృదన వాతా వరణంలో ఆత్మీయత అను రాగాలతో అనిర్వచనీయమైన భావనతో సాగింది. ఈ ఆత్మీయ కలయక కోసం అమెరికా నుంచి సురేంద్ర మరియు వెంకటేశ్వర రావు ప్రత్యేకంగా విచ్చేసి అందరినీ సంభ్రమాశ్చర్యాలతో ముంచెత్తారు. ఇంటర్మీడి యట్ మార్కులతో అగ్రికల్చరల్ బీఎస్సీ , చదివిన చిట్ట చివరి బ్యాచ్ గా తమకు ఉన్న గుర్తింపును ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. కొందరు అలనాటి సినిమా గీతాలను ఆలపించి అలరించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్. శ్రీనివాస్, పూర్ణంద్రరావు, కాటూరి నాగేశ్వర రావు, ప్రొఫెసర్ డి.వి.సాయిరాం కుమార్ నిర్వహించారు.



## మృతి చెందిన కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం అక్కయ్యపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు గమ్మని వెంకట్రావు ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో శనివారం చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబాన్ని ఓదార్చిన ఎమ్మెల్యే, వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పరంగా అందే పరిహారంతో పాటు పార్టీ సంక్షేమ నిధి నుంచి కూడా సహాయం త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

తాళ్లూరు, మేజర్‌న్యూస్: చీమకుర్తిలో జరిగిన జూనియర్ బాలికల విభాగంలో ఎన్.సౌందరయ్య 9వ తరగతి తూర్పు గంగవరం విద్యార్థిని ఖోఖో ఆటలో ఎంపిక కావడం జరిగింది. వీరు ఈ నెల 19, 20, 21వ తేదీల్లో ప్రకాశం జిల్లా జై.పంగులూరులో జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొననున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైయస్ఆర్ కె.ప్రసాద్ తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు కె.శివనాగరాజు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.

## లోక్ అదాలత్‌లో 90 మద్యం కేసులు పరిష్కారం



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శనివారం లోక్‌అదాలత్ 90 మద్యం కేసులు పరిష్కారం అయినట్లు సిఐ కె.శ్రీనివాసరావు తెలిపారు. దర్శి జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు నందు జరిగిన మెగా లోక్ అదాలత్ నందు దర్శి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పట్టుకున్న మొత్తం 90 కేసులు అక్రమంగా మద్యం అమ్ముతున్న 62 మంది వ్యక్తులపై పెట్టిన బెల్టు కేసులను, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న వ్యక్తులపై పెట్టిన 28 కేసులను , పట్టుకున్న వ్యక్తుల వద్ద నుండి ప్రభుత్వ నిబంధన ప్రకారం మొత్తం రూ.2,38,965లు అపరాధ రుసుముగా నిర్ణయించి ప్రభుత్వ ఖజానాకు కట్టించి ఆ కేసులను శనివారం పరిష్కారం చేశారని సిఐ శ్రీనివాసరావు తెలిపారు. మెగా లోక్‌అదాలత్‌లో దర్శి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, దర్శి ఎక్సైజ్ స్టేషన్ ఎస్సైలు రఫు సత్యనారాయణ, యూసఫ్ షరీఫ్‌లు, సిబ్బంది కె.శ్రీనివాసులు, సాయిబాబా, ఖాసిం పీరా పాల్గొన్నారు.



## దేవస్థానానికి ఇత్తడి హుండీ బహుకరణ

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానానికి ఒంగోలుకు చెందిన అలా వెంకట్రావు ధర్మపత్ని కల్పన కుమార్తె హరిచందన 70వేలు విలువ గల ఇత్తడి హుండీని పాలక మండల అధ్యక్షుడు చుండూరి మురళీ సుధాకర్ రావుకి అందజేశారు. అదేవిధంగా ఒంగోలుకు చెందిన వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం కుమార్తె శ్రీదేవి స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి 10,116 రూపాయలు చైర్మన్‌కు అందించారు. ఈ సందర్భంగా వచ్చిన దాతలు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు దూళిపాళ్ల వెంకటరత్నం, గోపి, కోటేశ్వరరావు, తదితరులున్నారు.

## ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలలో నిజాంపట్నం విజయం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలు శనివారం పిట్ల వారి పలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించారు. ఈ పోటీలలో నిజాంపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులకి మరియు పిట్లవారిపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులకు మధ్య పోటీపడి ఆడగా పిట్లవారిపాలెం మండలంపై నిజాంపట్నం మండలం ఒక్క వికెట్ నష్టానికి 100 పరుగులు చేసి విజయకేతనం ఎగురవేసింది. ముందుగా బ్యాటింగ్ చేసిన పిట్లవారిపాలెం మండలం 99 పలుకులకు ఐదు వికెట్లతో సాధించగా ఈ విజయాన్ని ఒక వికెట్ నష్టంతో 8 ఓవర్లతో విజయం సాధించినటువటి నిజాంపట్నం టీంకు నిజాంపట్నం మండల విద్యాశాఖ అధికారులు ఆర్ .శోభాసింద్, జి .శేషుగోపాలంలు నిజాంపట్నం టీమ్ కెప్టెన్ శ్రీమన్నారాయణకు అభినందనలు తెలియజేశారు. నిజాంపట్నం నుండి బెస్ట్ బ్యాటింగ్ నాగబాబు మాస్టారు వ్యవహరించారు.



## గోకుల్ షెడ్‌కు శంకుస్థాపన


వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రామగోపాలపురం గ్రామంలో గోకుల షెడ్ శంకుస్థాపన కార్యక్రమంలో మాజీ డిసియంయస్ చైర్మన్ బీరం వెంకటేశ్వర రెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు ఇంద్రభూపాల్‌రెడ్డి, మాజీ మండల టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, మండల టిడిపి తెలుగు యువత అధ్యక్షులు బొబ్బా రమణారెడ్డి, మండల క్లస్టర్ ఇన్‌చార్జి మినిగా కాశయ్య, గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.




## దాదా అమీన్‌పీర్ స్వాముల గంధ మహోత్సవం

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: జాండ్రపేటలోని మెరవణి దర్గా వద్ద శ్రీ దాదా అమీన్ పీర్ స్వాముల వారి 50వ గంధ మహోత్సవాన్ని ఈ నెల 16 నుంచి 18 వరకు మూడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వివరాలను శనివారం దర్గా వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దర్గా భక్త బృందం సభ్యులు వెల్లడించారు. మంగళవారం సాయంత్రం గం. 6.00లకు కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, అదే రోజు రాత్రి బయాన్ కార్యక్రమం అనంతరం అర్ధరాత్రి గంధ ఊరేగింపు దర్గా నుంచి బయలుదేరి జాండ్రపేట పట్టణ వీధుల్లో వైభవంగా సాగుతుందని తెలిపారు. ఈ మహోత్సవంలో కడప పెద్ద దర్గా పీఠాధిపతి హజరత్ ఖ్వాజా సయ్యద్ ఆరిఫుల్లా మొహమ్మద్ హుస్సేని స్వాముల వారు గంధ పఠన కార్యక్రమాన్ని నిర్వహిస్తారని పేర్కొన్నారు.

## ఘనంగా ఆదినారాయణరెడ్డి వర్ధంతి వేడుకలు



ఉలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్దపట్టపుపాలెంలో దివంగ నేత మాజీ శాసనసభ్యులు మానుగుంట ఆదినారాయణ రెడ్డి 37వ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వైయస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి అభిమానులు కీ.శే.దివంగత నేత మాజీ శాసనసభ్యులు మానుగుంట ఆదినారాయణ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆవల జయరాం, వాయిల వెంకటేశ్వర్లు, వాయిల రామయ్య, ఆవల చిన్న గోవిందు, సిహెచ్ చిన్న గోవింద్, పి.సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు నాగార్పమ్మ తల్లి కొలుపులు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ముండ్లమూరు నాగార్పమ్మ తల్లి కొలుపులు ఆదివారం జరుగనున్నాయి. కొలుపుల్లో భాగంగా ఈ నెల 12, 13తేదీల్లో వివిధ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. నాగార్పమ్మ తల్లి దేవాలయం 3వ వార్షికోత్సవం సందర్భంగా భక్తులు కొలుపులు నిర్వహిస్తున్నారు. గ్రామంలోని బేతపూడి, దొద్దాల కుటుంబాలు నాగార్పమ్మ తల్లి కొలుపులు నిర్వహిస్తున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## నేడు శ్రీకృష్ణదేవరాయలు, వంగవీటి, కనకం వెంకయ్యల విగ్రహావిష్కరణ



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని సిఐ ఆఫీస్ వద్ద శ్రీకృష్ణదేవరాయలు, వంగవీటి మోహన్‌రంగా, కనకం వెంకయ్యల విగ్రహావిష్కరణ ఆదివారం జరగనుంది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి డా.గొట్టిపాటి లక్ష్మి పాల్గొనున్నారు. విగ్రహ ఏర్పాట్లను టిడిపి యువ నాయకులు డా.కడియాల లలిత్ సాగర్ శనివారం పరిశీలించారు. దర్శి నియోజకవర్గంలోని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, వివిధ హొదాల్లో ఉన్న టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, వివిధ హొదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, క్లస్టర్లు, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని పట్టణ టిడిపి అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న కోరారు.



## త్రోబాల్ విజేత యాజలి ఉపాధ్యాయ జట్టు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యాజలి మహిళా ఉపాధ్యాయ జట్టు పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం హైస్కూల్ లో జరిగిన డివిజన్ స్థాయి త్రోబాల్ పోటీలలో విజేతగా నిలిచారని ప్రధానోపాధ్యాయురాలు సుగుణమణి తెలిపారు.బాపట్ల డివిజన్ స్థాయిలో 12 మండలాల నుంచి 7 మండలాల ఉపాధ్యాయులు ఈ పోటీలలో పాల్గొనగా కొల్లూరు,చెరుకుపల్లి పై విజయం సాధించి ఫైనల్ లో బాపట్ల జట్టుపై విజయం సాధించారని తెలిపారు.విజేతగా నిలిచిన త్రోబాల్ మహిళా ఉపాధ్యాయులను హెచ్ఎం సుగుణమణి, ఉపాధ్యాయులు అభినందించారు.

సూర్య
www.suryaa.com



# చీరాలలో టిడిపి విస్తృతస్థాయి సమావేశం





చీరాల, మేజర్‌న్యూస్: చీరాల టీడీపీ కార్యాలయంలో శనివారం తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య యాదవ్ హాజరయ్యారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య యాదవ్ మాట్లాడుతూ, టీడీపీ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల వరకు మరింత సమర్థవంతంగా తీసుకెళ్లాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ఎప్పుడూ ప్రజల మధ్య ఉండాలని పేర్కొన్నారు.రానున్న పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే పార్టీని బలోపేతం చేసే కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డులో పార్టీ నిర్మాణం బలపడేలా కమిటీలను చురుకుగా పనిచేయించాలని, బూత్ స్థాయిలో కార్యకర్తలను సిద్ధం చేయాలని సూచించారు. ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సమిష్టి కార్యాచరణతో ముందుకు సాగాలని అన్నారు. అదేవిధంగా పార్టీ క్రమశిక్షణను పాటిస్తూ ఐక్యతతో పనిచేయాలని, అంతర్గత విభేదాలకు తావివ్వకుండా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు. యువత, మహిళల భాగస్వామ్యాన్ని మరింత పెంచి పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించేలా ప్రోత్సహించాలని సూచించారు.చీరాల నియోజకవర్గ అభివృద్ధికి టీడీపీ ఎప్పుడూ కట్టుబడి ఉందని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే కొండయ్య యాదవ్ ఈ సమావేశంలో పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, టీడీపీ పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, చీరాల పట్టణ టీడీపీ మహిళా అధ్యక్షులు బత్తుల నాగేంద్ర మణి,చీరాల మండల పార్టీ అధ్యక్షులు గంజి పురుషోత్తం, వేటపాలెం మండల అధ్యక్షులు గుత్తి సీతారామాంజనేయులు, టీడీపీ సీనియర్ నాయకులు గుద్దంటి చంద్రమౌళి,నాదెండ్ల కోటేశ్వరరావు, టీడీపీ పట్టణ జనరల్ సెక్రటరీ మామిడాల సుబ్బారావు, మల్లెల రాజశేఖర్,ఉప్పటూరి విజయ్ పెద్ద సంఖ్యలో టీడీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణం పరిశీలించిన ఎమ్మెల్యే

చీరాల, మేజర్‌న్యూస్: ఈపురుపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణాన్ని చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారు అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నిర్మాణ పనులు నిర్ణీత గడువులో, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. గ్రామ ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఉండేలా కార్యాలయాన్ని అభివృద్ధి చేయాలని తెలిపారు. ఈ గ్రామపంచాయతీ కార్యాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్, టీడీపీ సీనియర్ నాయకులు గుద్దంటి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఏపి గిరిజన సంక్షేమ పాఠశాలలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం స్టువర్టుపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ పాఠశాలని ఆకస్మికంగా తనిఖీ చేసి పిల్లలకు మెను ప్రకారం పెడుతున్నారా అని నేరుగా పిల్లలను అడిగి తెలుసుకున్న బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన విద్యార్థులు, రోజూ కోడి గుడ్డు పెట్టడం లేదని, ఇప్పటివరకు స్వీట్ అసలు పెట్టలేదని ఎమ్మెల్యేకు విద్యార్థులు తెలిపారు చాలీచాలకుండా భోజనం పెడుతున్నారని బిక్క మొహం వేసిన విద్యార్థులు. సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సోమయ్య పై మండిపడిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ.చిన్నపిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేసినా పట్టించు కోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ప్రిన్సిపాల్ సోమయ్యపై కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందించడంలో ఉద్యోగులు విఫలమయ్యారని విచారం వ్యక్తం చేశారు. చిన్న పిల్లలకు స్నాక్స్, స్వీట్, రాగి లడ్డు అసలు పెట్టడంలేదని, మిగిలిన ఆహారం చాలీచాలకుండా పెడుతున్నారని, వీరిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు.



## టిడిపి నేత మహీంద్రాతో సీనియర్ నాయకుల భేటీ

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే తనయుడు, నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్‌ను టీడీపీ సీనియర్ నాయకులు మల్లీ రామకృష్ణ, గుంటూరు మాధవరావు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు.ఈ సందర్భంగా మహేంద్ర నాథ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా అందరూ సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో టీడీపీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు. అనుభవం, యువత శక్తి కలిసి పనిచేస్తే పార్టీ మరింత బలపడుతుందని వారు పేర్కొన్నారు.చీరాల ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## బధిరుల ఆశ్రమ పాఠశాలకు 90 మంచాలు అందజేత




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండల పరిధిలోని వెదుళ్ళపల్లి బధిరుల ఆశ్రమ పాఠశాలలో 6 లక్షల రూపాయలు విలువగల 90 మంచాలు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు శనివారం అందజేశారు.సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజును పూల మాలలతో ఘనంగా సన్మానించిన విద్యార్థిని విద్యార్థులు.బదిరుల పాఠశాల విద్యార్థులకు మంచాలు లేవు అని ఉపాధ్యాయులు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయులుకు తెలుపగా మంత్రి ఆదేశాల మేరకు 6 లక్షల రూపాయలు విలువగల 90 మంచాలు పాఠశాలకు ఇవ్వడం జరిగింది. పాఠశాల విద్యార్థులకు ఇలా సేవ చేయడం నిజంగా నాకు చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. పాఠశాల ప్రాంగణంలోని జంగిల్ క్లీనింగ్ కూడా తమ స్వంత నిధులతో చేపించి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.సాంఘిక సంక్షేమ శాఖ 44లక్షలు నిధులు మంజూరు కాగా నూతన భవనాలు నిర్మించిన, రోడ్డు మరియు ట్రాక్,ఉన్న భావనల రూపురేఖలు మారుస్తామని ఎమ్మెల్యే తెలిపారు. పాఠశాలలోని విద్యార్థులను కంటికి రెప్పలా చూసుకుంటున్న ఉపాధ్యాయులను ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అభినందించారు.



## అశోక్ జన్మదిన వేడుకలు

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని కాకాని పాలెం మండపం వద్ద క్లస్టర్ ఇంచార్జ్ కాకాని అశోక్ జన్మదిన వేడుకలు శనివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీ కేకును అశోక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన తెలుగుదేశం పార్టీలోని వివిధ విభాగాల నేతలు కార్యకర్తలు, అభిమానులు స్థానికులు అశోక్‌కు కేకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## తిరుమల శ్రీవారి సన్నిధిలో ముత్యాల భారతినారాయణరెడ్డి

సియస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యలూరివారిపల్లె సర్పంచ్, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల భారతి నారాయణ రెడ్డి దంపతులు శనివారం తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా వరహా నరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం కుటుంబ సభ్యులతో కలసి శ్రీవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ముత్యాల భారతి నారాయణ రెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## చదువు,ఆటలు రెండు అవసరమే: డిప్యూటీ తహసీల్దార్



కర్లపాలెం, మేజర్‌న్యూస్: చదువుతో పాటు హైవెండ్ హైస్కూల్‌లో జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని కర్లపాలెం డిప్యూటి తహసీల్దార్ శ్రీదేవి అన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా బాక్సులంగడి క్రీడా అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ -12, అండర్ -17 బాల బాలికల ఎంపికలు హైవెం డ్ ప్రైమరి హైస్కూలలో శనివారం నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లాలోని పలు పాఠశాలల నుండి 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులను కర్లపాలెం మండల డిప్యూటి తహసీల్దార్ శ్రీదేవి ,పాఠశాల కరస్పాండెంట్ పి. ఉదయ చంద్రరావు ,జిల్లా కార్యదర్శి మల్లెల శామ్యూలు వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు .జిల్లా స్థాయి బాక్స్ లంగడి క్రీడా పోటీలను హైవెండ్ హైస్కూల్ లో నిర్వహించి నందుకు యాజమాన్యంకు అభినందనలు తెలిపారు.పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు బి. వీరశేఖర్ క్రీడలను పర్యవేక్షించారు. ఎంపిక కాబడిన క్రీడాకారులు ఈ నెల 21,-22 తేదీలలో నెల్లూరు జిల్లాలోని "డి.బి.యస్" ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని జిల్లా కార్యదర్శి మల్లెల సామ్యూల్ తెలిపారు .ఈ కార్యక్రమంలో పిడి లు కోవూరి శ్రీనివాసరావు ,వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి ,మీసాల శ్రీనివాసరావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు